# ప్రజాశక్తి

ఆదివారం 26 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు


# మరోసారి ట్రూఅప్ షాక్

## నాల్గో సారి మోపనున్న అదనపు భారం

## విద్యుత్ ఛార్జీల పెరుగుదలపై జనం బెంబేలు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యుత్ చార్జీల రూపంలో అదనపు వసూళ్ల పర్వం కొనసాగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం విపరీతమైన భారం మోపుతోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 18 లక్షల మందిపై వినియోగదారులు ఉండగా వీటిల్లో 16 లక్షల మంది పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారు. తాజాగా మరో సారి ఛార్జీల భారం మోపడానికి రంగం సిద్ధం అవుతుందని వార్తలు రావడంతో వినియోగదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. సాధారణ వినియోగ ఛార్జీలతో పాటు ట్రూఅప్ ఛార్జీలు ప్రతి యూనిట్‌కు సగటున 1.50 పైసలు భారం పడుతోంది. ఈ ఛార్జీలు మూడుఏళ్లపాటు వసూలు చేయనున్నారు. ఇప్పటికే దాదాపు 18 నెలలుగా అదనపు వసూళ్లకొనసాగుతున్నాయి. వీటిపై స్థిర ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఆలస్యానికి అదనపు రుసుము కూడా పడనుంది. గత నాలుగేళ్లలో ఏడుసార్లు ఛార్జీలను పెంచారు. గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రతి నెలా వసూలు చేస్తున్నారు. ట్రూఅప్ వల్ల ప్రతినెలా రూ.40 నుంచి రూ.150 వరకు అదనపు భారం పడుతోంది. ఈ ట్రూఅప్ ఛార్జీల వసూలు కొనసాగుతుండగా మరోసారి ఇదే రీతిలో అదనపు వసూళ్లకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందనే వాదనలు విన్పిస్తున్నాయి. విద్యుత్ పంపిణీ సంస్థలకువస్తున్న నష్టాలను పూడ్చుకునేందుకు ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేయకుండా నేరుగా వినియోగదారులపై భారం మోపేందుకు ఛార్జీల పెంపు ఒక్కటే పరిష్కారంగా అధికారులు ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తున్నారు. ఇప్పటికే 2014-2019లో డిస్కంలకు వచ్చిన నష్టాలకు సంబంధించి ఇప్పుడు వసూలు చేయడం ఏమిటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈఛార్జీల వసూలు పరంపర కొనసాగిస్తూనే తాజాగా 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డిస్కంలకు వచ్చిననష్టాలకు కూడా ఆరునెలలుగా వసూలు చేస్తున్నారు. యూనిట్‌కు రూ.40 పైసలు అదనం భారం ప్రతి ఒక్కరికి తప్పడంలేదు. ఇలా ఈ భారం ఏడాదిపాటు కొనసాగనుంది. ప్రతి ఆరునెలలకు ఇంధన సర్దుబాటు ఛార్జీలు పెంచుతున్నారు. మరో వైపు స్థిర ఛార్జీలను కూడా పెంచారు. వాస్తవంగా వినియోగించుకున్న యూనిట్లకు కన్నా ఇతరఛార్జీల భారం రూ.200 నుంచి రూ.300 వరకు అదనంగా చెల్లించాల్సి వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. సాధారణ వినియోగదారులకు గత ప్రభుత్వంలో తమకు రూ.300 లోపు బిల్లు వచ్చేదని గత నాలుగేళ్లలో వివిధ రూపాల్లో పెరిగిన విద్యుత్ ఛార్జీల వల్ల క్రమంగా ఈ బిల్లులు రూ.500 దాటి పోతున్నాయని పేద వర్గాలు వాపోతున్నాయి. రానున్న రెండేళ్లపాటు ట్రూ అప్ చార్జీల భారం కొనసాగనుంది. జిల్లా వాసులపై ఏటా రూ.60 కోట్లకుపైగా అదనపు భారం పడుతోంది. గతేడాది కాలంగా వివిధ ఛార్జీల పేరుతో వినియోగం కన్నా బిల్లులు అదనంగా వస్తు న్నాయని వినియోగదారులు

2లో

జిజిహెచ్‌లో రోగులకు జనరిక్ మందులు అందజేస్తున్న సూపరింటెండెంట్

# జిజిహెచ్‌లో మరో జనరిక్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో లాభాపేక్ష లేకుండా చౌక ధరలో జనరిక్ మందులను రోగులకు ఇవ్వాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఆసుపత్రి క్యాజువాల్టీ ఎదురుగా ఖాళీ స్థలంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరిక మందుల షాపును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేద రోగులు వస్తుంటారని అలాంటి వారికి ఆసుపత్రిలో దొరకని మందులను చౌకగా అందించాలని కోరారు. అత్యవసర మందులు జనరిక్ షాపులో తక్కువ ధరకు దొరుకుతాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకం తో ఆసుపత్రికి రోగులు వస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తక్కువ ధరకు మందులు అందించాలని ఆయన చెప్పారు. మార్కెట్ రేటు కంటే జనరిక్ మందుల షాపులో 30 నుంచి 40 శాతం పైగా తగ్గించి మందు లను అందిస్తున్నారని ఆయన అన్నారు. డిఆర్‌డిఎ అధికారి పున్నారావు, జిల్లా సమైఖ్య కమిటీ అధ్యక్షురాలు కార్యదర్శి ఏ శారమ్మ , ఎం.ఝాన్సీ రాణి , సివిల్ సర్జన్ ఆర్ యమ ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ రోజని, డి ఆర్ డి ఏ పిడి హరిహరనాద్, జనరిక్ మందుల షాపు ఇంచార్జి షంషేర్, స్త్రీ నిధి డైరెక్టర్ కె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## 230 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

2లో

## ఓటర్ల జాబితాలపై వివాదాలు

8లో

మురళీ మోహన్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేస్తున్న చాన్సలర్ డాక్టర్ కోనేరు సత్యన్నారాయణ, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ

## ఘనంగా కెఎల్‌యు 13వ స్నాతకోత్సవం

### సినీ నటులు మురళీమోహన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

8లో

తాడేపల్లి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

### 27,28 తేదీల్లో విజయవాడలో

## కార్మిక, కర్షక మహాధర్నా జయప్రదం చేయండి

### గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రైతు, కౌలు రైతు, వ్యకాస, సిఐటియు సంఘాల విస్తృత ప్రచారం

4, 5లో

# పరిమితి దాటితే పనిష్మెంట్

## విద్యార్థులను తరలించే ఆటోలపై ట్రాఫిక్ పోలీస్‌ల తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పాఠశాలల విద్యార్థులను తరలించే ఆటోలపై గుంటూరులో ట్రాఫిక్ పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. అటో డ్రైవర్లు నిబంధనలు పాటించకుండా పరిమితికి మించి పిల్లలను ఎక్కిం చుకొని నడుపుతున్నారని గుర్తించారు. పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కౌన్సెలింగ్ ఇచ్చారు. కొత్తపేటలో పెద్ద సంఖ్యలో ఆటోలను నిలిపివేసి విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈస్టు ట్రాఫిక్ సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐ ఎం.షరీఫ్ పాల్గొన్నారు.


జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...

న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయవాద గుమస్తాలకు, న్యాయ సిబ్బందికి, కక్షి దారులకు, జాతీయ న్యాయదినోత్సవ శుభాకాంక్షలతో...

అన్ని రకాల వ్యాపార ప్రకటనలుచేయబడును.
కోర్టు ప్రకటనలు మా ప్రత్యేకత

V.L. Ads

Office : Door No. 4-8-137, Sakethapuram Street, Koritepadu, Guntur. Cell : 91604 29758, 94409 87083

జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయ సిబ్బందికి, గుమస్తాలకు, కక్షిదారులకు, జైలుశాఖ సిబ్బందికి జాతీయ న్యాయదినోత్సవ, భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

టి.సందీప్ ఐశ్వర్, B.Com., LLB

అడ్వకేట్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 8121215143

## జై భీమ్ పార్టీకి గుర్తింపు లేదు

**న్యాయవాది ఎం.సుజాత ఆరోపణ**

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

భారత ఎన్నికల కమిషన్‌లో రిజిస్ట్రేషన్ లేని జై భీమ్ భారత్ పార్టీ పేరుతో తనను ఆర్థికంగా నష్టపరిచారని ఆ పార్టీ నాయకు రాలు, న్యాయవాది మాదే సుజాత ఆరోపించారు. గుంటూరులోని అంబేద్కర్ భవన్‌లో శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆర్‌టిఐ ద్వారా దరఖాస్తు చేయగా జై భీమ్ భారత్ పార్టీ పేరుతో ఎటువంటి రిజిస్ట్రేషన్ లేదనిభారత ఎన్నికల కమిషన్ తెలిపిందని చెప్పారు. ఆ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ తనను రూ.12 లక్షలు నష్టపరిచారని అన్నారు. 2019వ సంవత్స రంలో జై భీమ్ యాక్సిస్ జస్టస్ పేరుతో ఉన్న ఆర్గనైజేషన్ లో చేరామని అప్పటినుండి ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానని తెలిపారు. గత ఏడాది జులైలో ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా నియమించారని చెప్పారు. ఈ మధ్య కాలంలో తనను జై భీమ్ భారత్ పార్టీ పేరుతో జరిగే కార్యక్రమాలకు ఆహ్వానించకపోవడంతో అను మానం వచ్చి తన స్నేహితుని చేత ఆర్టీఐ లో భారత ఎన్నికల కమిషన్ సంప్రదించగా అటువంటి పార్టీ లేదని రాతపూర్వకంగా సమాచారం ఇచ్చారని తెలిపారు. జడ శ్రావణ్ కుమార్ భారత ఎన్నికల కమిషన్ లో రిజిస్ట్రేషన్ లేని జై భీమ్ భారత్ పార్టీ పేరుతో మమ్ములను మోసగించారని అన్నారు. సభ్యత్వ నమోదు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మీడియా సమావేశంలో పార్టీ నాయకులు కోట దయామణి, దాసరి ద్రాక్షావల్లి, గోదా రమేష్ కుమార్ పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I **CHENNAMSETTY SRINIVAS** (Old Name), S/o (Late) **CHENNAMSETTY VENKATESWARA RAO**, R/o D.No. 6-26-32/1, Salipeta, Donka Road, Guntur, Guntur District - 522002, Andhra Pradesh, have changed my name to **CHENNAMSETTY SRINIVASA RAO**. Hereafter my name is known as **CHENNAMSETTY SRINIVASA RAO.**

**బహిరంగ ప్రకటన**

ప్రస్తుతం పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, సాంబశివ నగర్ 1వ లైను నివాసి అయిన గాండ్ల బ్రహ్మారావు గారి కుమారుడు గాండ్ల సురేష్ అను వారు మాకు ఇచ్చిన వివరాల మేరకు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్లయింటు అయిన గాండ్ల సురేష గారి పేరిటకు వారి తల్లి గారైన గాండ్ల ధనలక్ష్మీ, వారి చెల్లి అయిన ముత్యాల పావని గార్లు తేది. 20-01-2022న గిఫ్ట్ శెటిల్‌మెంటు దస్తావేజు నెం.429/2022 రును రిజిస్టరు చేసిన దరిమిలా సదరు ఆస్థి మా క్లయింటు అయిన గాండ్ల సురేష్ గారి స్వాధినానుభవ హక్కుభుక్తములో యుండియున్నది. కావున నాటి నుండి సదరు ఆస్థికి మా క్లయింటు అయిన గాండ్ల సురేష్ గారు హక్కుదారులైయున్నారు.అయితే సదరు దస్తావేజు యొక్క లింకు దస్తావేజు నెం.838/1993 రు మరియు దస్తావేజు నెం.840/1993ర్ల ఒరిజినల్స్ ను మా క్లయింటు తేది:01-07-2023న జిరాక్సల నిమిత్తం షాపుకు వెళుతుండగా చిలకలూరిపేట ఎన్.ఆర్.టి సెంటర్ నందు పోయినవి. కావున సదరు దస్తావేజులను ఉపయోగించి అగ్రిమెంట్లు,తనఖాలు, దస్తావేజులు వగైరాలు సృష్టించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. సదరు దస్తావేజులు దొరికిన యెడల దిగువ అడ్రస్సు నందు యివ్వగలరు.

ప్రస్తుతం మా క్లయింటు యీ షెడ్యూలు ఆస్తిపై లోను నిమిత్తం (**SBI Bank బోయపాలెం శాఖ IFSC No.SBIN0021286**) నందు సంప్రదించి లోను తీసుకొనుచున్నారు. కావున యీ షెడ్యూలు ఆస్థి గురించి గాని, మా క్లయింటు హక్కుల గురించి గాని, సదరు దస్తావేజు గురించి గాని, తీసుకొను లోను గురించి గాని ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ఈరోజు నుండి ఏడు రోజులులోగా తమ అభ్యంతరములను రాత పూర్వకముగా తగు ఆధారములతో మాకు తెలియజేయగలరు. లేని యెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు లోను తీసుకొనెదరు. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింటుకు గాని బ్యాంకు గాని బద్దపరచజాలవని తెలియజేయడమైనది.

**సం/-దాసరి చిట్టిబాబు, అడ్వకేట్,**
**చిలకలూరిపేట, సెల్.నెం.9908061232**

## అర్హులందరికీ ఓటు హక్కు

**ప్రజాశక్తి-గుంటూరు** :అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా బిఎల్‌ఓలు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పలు విద్యా సంస్థల్లో ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఇప్పటికే వార్డు సచివాలయాల వారీగా బిఎల్‌ఓలు తమ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా అవగాహన కల్పించారన్నారు. ఇంకా

వివిధ కాలేజిల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న జిఎంసి అధికారులు

ఎవరైనా 18 ఏళ్లు నిండి ఓటు లేకుంటే వారికి కూడా ఓటు కల్పించేలా స్వీప్ కార్యక్రమం ద్వారా విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్‌ఓలు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, సూపర్వైజరి అధికార్లు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**నగర కమిషనర్ కీర్తి చేకూరి**

**ప్రజాశక్తి-గుంటూరు**

నగరంలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా ఈఈలు పర్యవేక్షించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శనివారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఈ.ఈ.ల వారీగా పనుల పురోగతిపై సమీక్షించి, కొన్ని ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు నిర్దేశిత గడువు మేరకు పనులు చేయట్లేదని, పనుల్లో జాప్యం జరిగితే ప్రజలు ఇబ్బందులకు గురవుతారన్నారు. ఈఈలు తమ పరిధిలోని ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించు కొని, వేగంగా జరిగేలా చూడాలన్నారు. ఏటి అగ్రహారం, కుగ్లర్ హాస్పిటల్, పెద పలకలూరు రోడ్లలో పెండింగ్ పనుల పూర్తికి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సంయుక్త కార్యాచరణ

మాట్లాడుతున్న కమిషనర్

చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ భాస్కర్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస్, ఏసిపి అజయ్ కుమార్, డి.ఈ.ఈ.లు, టిపిఎస్ లు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో అప్రెంటిస్ షిప్ అభ్యర్థుల జాబితా విడుదల

**ప్రజాశక్తి-గుంటూరు**

ఎపిఎస్ఆర్‌టిసిలో ఐటిఐ అప్రెంటిస్‌షిప్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, ధ్రువపత్రాల పరిశీలిన పూర్తి చేసుకున్న అభ్యర్థుల జాబితాను apsrtc.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం రవికాంత్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు తమ ఎస్ఎస్‌సి, ఐటిఐ మార్కుల జాబితా, ఎన్‌సివిటి, క్యాస్ట్, ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఒరిజినల్స్ తీసుకొని విజయవాడ, విద్యాధరపురంలోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజికి ఈనెల 29వ తేదీలోగా హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 7382900299, 7330776946 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక టిజెపియస్ కాలేజిలో శనివారం చంద్రయాన్ 3 విజయోత్సవంలో భాగంగా విద్యార్థులలో స్ఫూర్తిని నింపేందుకు ఇన్ఫినిటీ ఇన్స్పైర్ అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి పార్థసారథి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పరిశోధనా దష్టి చాలా అవసరమని, ప్రశ్నించే తత్త్వం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, అటువంటప్పుడే ఎటువంటి ప్రశ్నకైనా పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ఇస్రో శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసు నుండే మంచి లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని, వాటికోసం నిరంతరం శ్రమించాలని, ఒక ప్రణాళిక ప్రకారం దాన్ని చేరుకోవాలని, అంతే కాకుండా మానవుడు పుట్టిన దగ్గరనుండి, చనిపోయే దాక నిరంతర పరిశోధకుడిలా ఉండాలని చెప్పారు. అనంతరం వక్తత్వం, వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ట్రెజరర్ వి.కష్ణానంద్, వాసవి విద్యా నిది కమిటీ సెక్రటరీ పి.నాగసుందరం, జాయింట్ సెక్రటరీ పి. నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

మొక్కలు నాటుతున్న పార్థసారథి, సైంటిస్ట్ శ్రీధర్

మాట్లాడుతున్న పాతపాటి అంజిబాబు

## నేడు రజక ఆత్మగౌరవ మహాసభ

**ఎఎన్‌యు ఎదుట ఏర్పాట్లు**

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

రజక ఆత్మగౌరవ మహాసభ ఆదివారం సాయంత్రం 4 గంటలకు నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఉన్న స్థలంలో నిర్వహిస్తున్నట్టు రజక సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు తెలిపారు. శనివారం సభా స్థలిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్ష మంది హాజరు అవుతారని అన్నారు. ఈ సభ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. శాసనసభ, పార్లమెంటులో దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. రజకులను ఎస్‌సిల జాబితాలో చేర్చాలన్నారు. బిసిల్లోని మత్స్యకార, చేనేత, గౌడ కులస్తులకు ఇచ్చినట్టుగానే రజకులకు కూడా ఫించన్లు ఇవ్వాలని, చెరువుల లీజులను రద్దుచేసి యాజమాన్య హక్కులను కల్పించాలని, నామినేటెడ్ పోస్టుల్లో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సభలో రజక సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, జి.దేవేంద్రప్ప, జమ్ముల లక్ష్మీప్రసాద్, గుంటకల మురళీమోహన్, వాడాల నాగరాజు, పి సాంబశివరావు, కాకుమాను శ్రీనివాసరావు, కొల్లూరు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రలకు బయోమెట్రిక్ అమలు

**సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్**

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రి లో పని చేసే ఆరోగ్య మిత్రలకు కూడా డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ముఖ ఆధారిత బయో మెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రి లోని జగనన్న ఆరోగ్య సురక్ష సమాచార కేంద్రానికి వచ్చే రోగులకు ఆరోగ్య మిత్రలు సేవలు అందించే విషయంలో అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలపై ఆరోగ్య మిత్రలను శనివారం ఆయన నిలదీశారు. ప్రజలకు సేవలందించడంలో జాప్యంపై నిలదీస్తే సేవలను ఆపుతామని ఆరోగ్యమిత్రలు చెప్పడం సరికాదన్నారు. ఆరోగ్య మిత్రల సేవలు బంద్ చేస్తే ప్రత్యామ్నాయ ఏర్పట్లను కూడా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. మీ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే కుదరదని ప్రజల కోసం పనిచేయాలన్నారు. ఆసుపత్రికి ఆరోగ్య మిత్రలు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అసలు వారంతా పని చేస్తున్నారా లేదా అనే విషయాలు కూడా తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆసుపత్రి లో రోగులకు సేవలు అందిస్తున్నారో లేదో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అయన చెప్పారు. ఎవరికి వారు ఆరోగ్య మిత్ర లు విచ్చలవిడిగా సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఆ యన గుర్తు చేసారు. కొంతమంది బాధ్యతగా పని చేస్తున్నట్లు కనపడటం లేదు. దీనివల్ల వ్యవస్థ నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆ యన ఆందోళన వ్యక్తం చేసారు. ఆరోగ్య మిత్రల సేవలు బంద్ చేస్తామని ప్రచారం చేసిందెవరో విచారణ చెయ్యాలసిందిగా ఆ యన సంబంధిత అధికారులకు ఆదేశించారు.సివిల్ సర్జన్ ఆర్ యమ ఓ డాక్టర్ సతీష్ కుమార్, మానసిక విభాగం వైద్యులు కిరణ్ పాల్గొన్నారు.

**In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari Dsitrict**
**M.V.O.P. No. 75/2023**

*Between:*
Talluri Pushpa Rathnam and another
*(1st Petitioner being minor represented by her grandmother and guardian Talluri Ammaji P2)* ***...Petitioner***

AND

Doddavarapu Veerabhadra Rao @ Veerababu and others ***...Respondents***

***Notice to Respondent:***

***R-1:*** Doddavarapu Veerabhadra Rao @ Veerababu, S/o. Venkateswara Rao, age 53 years, Mekha vari Veedhi, Jagannadhapuram, Kakinada, E.G.Dt., Pin: 533577 (Driver of Lorry bearing Regd. No. AP 16 TT 3296).

***R-3:*** K.Varalakshmi, W/o. Srinivasa Rao, age not known, Door No. 1-100, Chowtapapayapalem, Rajupalem, Guntur Dt., Pin: 522416 (Insured of Lorry bearing Regd. No. AP 16 TT 3296).

In the above M.V.O.P. No. 75/2023 the 1st and 3rd Respondents hearing date stand posted to **06-12-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

***Hearing date: 06-12-2023***

**N.RAJASEKHAR,** Advocate
Amalapuram — Amalapuram
Dt: 23-11-2023 — Cell: 9849193665

**బహిరంగ ప్రకటన**
**మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి గురజాల వారి కోర్టులో**
**ఐ.పి. నెం. 51/2023**

బిట్వీన్ :
కొమ్మారెడ్డి లక్ష్మయ్య .... పిటీషనర్

వర్సెస్

1) కొమ్ముల శ్రీను 2) నాలి మల్లిఖార్జునరావు 3) కుర్రా వెంకయ్య 4) నాగినేని కోటేశ్వరరావు 5) పత్రా ఏసోబు 6) గాలం అంజయ్య 7) రామగిరి లాల్ 8) దేవరాయి కోటేశ్వరరావు 9) యలగాల చిన వెంకటేశ్వర్లు 10) మిసారి కొండయ్య 11) వలపా అమరయ్య 12) మాదగాని వెంకటేశ్వర్లు, 13) మొగిలి నాగశ్రీను 14) మల్లాది పర్వతాలు 15) మొగిలి నాగేశ్వరరావు 16) అఫిషియల్ రిసీవర్ .... రెస్పాండెంట్స్

పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటీషను ద్వారా పిటీషనర్ అయిన కొమ్మారెడ్డి లక్ష్మయ్య తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పై కోర్టులో ఐ.పి. నెం. 51/2023 నెంబరు పిటీషన్‌ను దాఖలు చేయడమైనది. కోర్టువారు ది. 12-12-2023వ తేదీని మీ యొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున పై కోర్టులో పై తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు అందరూ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోవలసినదిగా ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వాయిదాతేది: 12-12-2023
సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, గురజాల

**ఇట్లు**
**వి.ఏడుకొండలు,**
**పిటీషనర్ తరపున న్యాయవాది, మాచర్ల**

**ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి**

నా క్లయింట్ అయిన గంటా తిరుమల చంద్రశేఖర్ తండ్రి.గంటా వీరభద్రరావు, డోరు నెం.7-20-292 రు, శారదకాలనీ, గుంటూరు సిటి, వారి నుండి సమాచారము పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది.17-12-2022సం॥తేదీన, నా క్లయింట్ అయిన గంటా చంద్రశేఖర్ గారు కోటిపల్లి శ్రీరామమూర్తి గారి కుమార్తెయున్నూ, మరియు కూరపాటి వెంకటరమణ గారి భార్య కూరపాటి సుజాత గారి వలన క్రయం పొంది ఒక విక్రయ దస్తావేజును వ్రాయించుకొని శ్రీ పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, ద.నెం.5349/2022 రుగా రిజిష్టరు చేయించుకున్న క్రయ దస్తావేజు రీత్యా సంక్రమించినట్లి పెదకాకాని గ్రామ డి.నెం.609/1బి రు, మింజుమలె చ.గ.73 లు ఆస్థి అయి వుండి వున్నది. సదరు ఆస్థికి సంబంధించిన కాగితాలు పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు వద్దకే జిరాక్స్ తీసుకురావడానికి ది. 11-2023వ తేదీన వెళ్లగా సదరు ఆస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ నెం.77/2002 రు గల ఒరిజినల్ దస్తావేజు పోయినది. సదరు లింకు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని నా క్లయింట్‌కు గాని తెలియపరచగలరు.

**ఇట్లు**
**మొలబంటి లక్ష్మీ కాంత్,**
**అడ్వకేట్,**
**సెల్.నెం.9010868587**
**నా క్లయింట్ సెల్ నెం. 8374545739**

## మహిళలపై హింస మానవ హక్కుల ఉల్లంఘనే

ప్రకాశక్తి-చిలకలూరిపేట

మహిళలను హింసించటం కూడా మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని రిటైర్డ్ ప్రిన్సిపల్ తోటకూర వెంకటనారాయణ అన్నారు. మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పోతవరం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఓ కార్యక్రమం నిర్వహిచారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటనారాయణ మాట్లాడుతూ భారతీయ సమాజంలో స్త్రీ ,పురుషుల మధ్య ఉన్న అసమానతలను, చెడు సంప్ర దాయాలను ధిక్కరించిన రాజా రామ్మోహన్ రాయ్, జ్యోతిరావు పూలే రామస్వామి నాయకర్, డాక్టర్ అంబేద్కర్‌ల కృషిని ఆయన వివరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ చిలక లూరిపేట అధ్యక్షులు కాపు వెంకట రావు కార్యదర్శి ఆళ్ల వేమన రెడ్డి మాట్లాడుతూ మహిళలను హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని, పోలీసుల నైజం మారాలని శిశు సంక్షేమ శాఖ హోంంశా ఖ కలిసి మహిళలకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు ,విద్యార్థినిలు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## జెండర్ క్యాంపెనింగ్ ర్యాలీ

ప్రజాశక్తి-నకరికల్లు

ఆడపిల్లల అక్షరాస్యత, బాల్యవివాహాలు, సమానత్వం, ఆరోగ్యం పై నకరికల్లు ఎంపిడిఒ కార్యాలయం నుండి వై జంక్షన్ వరకు డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం సునీత మాట్లాడుతూ వచ్చే నెల 22వ తేదీ వరకు నెలరోజులపాటు ప్రతి గ్రామంలో మహిళా సభ్యుల సహకారంతో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, ఎంపీపీ మేచారపు అనురాధ, తహశీల్దార్ నగేష్, ఎంపిడిఒ బండి శ్రీనివాసరెడ్డి, విజ్ఞేశ్వర మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఆదిలక్ష్మి,షకీలా, విఒఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యడ్లపాడు

జెండర్ ఆధారిత హింస కు వ్యతిరేకంగా యడ్లపాడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షురాలు పి.ఝాన్సీ సాగర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం నేటి నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు ప్రతిరోజు ఆదివారం సెలవు రోజు మినహాయించి ప్రతి గ్రామపంచాయతీలో జెండర్ పై అవగాహన సదస్సులు జరుగుతాయని ఎపిఎం ఎ.జగ్జీవన్ రావు తెలిపారు.

# కార్మిక, కర్షక మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ పిలుపు నిచ్చారు. శనివారం కోటప్పకొండ రోడ్డు లోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు అన్ని రాష్ట్ర, కేంద్రాల్లో రెండు రోజుల పాటు మహా ధర్నాలు నిర్వహిసున్నట్లు చెప్పారు. రైతులు పండిం చిన ఉత్పత్తుల వ్యయానికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరల చట్టం లేక పోవడం వలనే పత్తి కి మద్దతు ధర రూ 7 వేలు ఉన్నప్పటికీ రైతుల వద్ద నుండి రూ6 వేలకే కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం సాగు దారులలో 70 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని కౌలు రైతులందరిని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంలో ప్రభుత్వ రాయితీలను కౌలు రైతులకు ఇవ్వాలని కేరళ రాష్ట్రం తరహా రుణ విమోచన చట్టం పార్లమెంటులో అమోదించి రైతుల ఆత్మహత్యలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పంటలకు సమగ్ర ప్రభుత్వ రంగ పంటల భీమాను ఏర్పాటు చేయా లన్నారు. పల్నాడు జిల్లాలో వర్షాధార పంటలకే భీమా ఉందని సాగర్ కాలువల కు నీరు విడుదల చేయని కార ణంగా జిల్లా మొత్తం వర్షాధార పంటలుగా పరిగణించి బీమా అమలు చేయాలన్నారు. పల్నాడు జిల్లాలో లక్ష పైగా బోర్ల ద్వారా పంటలు పండిస్తున్నారని, మెరుగైన విధంగా ఉచిత విద్యుత్ ను కొనసాగించాలన్నారు .వ్యవసాయ మోటార్లకు మీటర్ల ప్రక్రియ కేంద్ర ఎలక్ట్రిసిటీ బిల్లును ఉప సహరించా లన్నారు. అసైన్డ్ భూముల లబ్దిదారుల కు పట్టా హక్కులు కల్పించాలని, అన్ని రకాల భూముల సాగు రైతులకు పట్టాహక్కులు కల్పించాలని,వ్యవసాయ ఉప కరణాలు, ఆహార ఉత్పత్తుల పై జి.ఎస్.టి తగ్గించ డంతో పాటు పెట్రోల్ , డీజిల్ , గ్యాస్ పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ తగ్గిం చాలని తదితర డిమాండ్లతో చేపట్టే మహా ధర్నాకు కేంద్ర కార్మిక సంఘాలు , ప్రజాసంఘాలు , స్వచ్ఛంద సంస్థలు తమ పూర్తి మద్దతును ప్రకటించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ, చిత్రంలో గోపాలరావు, రామారావు

ఈపూరు లో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కె.హనుమంతురెడ్డి

ప్రజాశక్తి-ఈపూరు

అప్రజాస్వామిక బిజెపిని ఓడించే లక్ష్యసాధనలో భాగంగా విజయవాడలో ఈ నెల 27, 28న చేపట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కె.హనుమంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో దేశంలో బిజెపి అవలంబిస్తున్న విధానాలను గ్రామ ప్రజలకు వివరించారు. రైతులు,వ్యవసాయ, పారిశ్రామిక కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, మైనార్టీలు, దళి తులు, షెడ్యూలు తెగల వారితో సహా అందరి సమస్యల పరిష్కార డిమాండ్ల సాధన కోసం ఉమ్మడిగా కృషి చేయాలని, మహాధర్నాకు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయ కులు మేడికొండ దేవ సహాయం, సిపిఐ నాయకులు ఊట్ల రామారావు,దేవతి మెహర్ స్వరాజ్, షేక్ నాసర్ బీ పాల్గొన్నారు.

# చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు

## సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్ ఆగ్రహం

ప్రజాశక్తి -నకరికల్లు

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి మేచారపు అనురాధ అధ్యక్షత వహించారు. తమ గ్రామంలో విద్యుత్ లైన్ మెన్ లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యుత్ శాఖ ఏడి ఈ, ఏఈ అధికారులపై గుళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసిలు, సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నకరికల్లు బ్యాంకు బజారులో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ఉన్నాయని, అవి మార్చలని గత రెండు సర్వసభ్య సమావేశాలలో తెలియజేసిన విద్యుత్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. విద్యుత్ శాఖ ఏఈ నాగ సురేష్ బాబు మాట్లాడుతూ వారం రోజులలో సమస్యను పరి ష్కరిస్తామని ప్రజా ప్రతినిధులకు హామీ ఇచ్చారు. నకరికల్లులోని ఆయుర్వేదిక్ వైద్యశాల కు స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డిసెంబర్ 10వ తేదీ నుండి కుల గణన పకడ్బందీగా జరుగుతుందని తహశీల్దార్ నగేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు, హుస్సేన్ బి బాషా, ఎంపిటిసి సభ్యులు సర్పంచులు, ఎంపిడిఒ బండి శ్రీనివాసరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఎడి శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ నగేష్

ధర్నాలో కూర్చున్న రిటైర్డ్ ఉద్యోగులు

## 'ఆత్మ విశ్వాసమే మా ఏకైక ఆయుధం'

ప్రజాశక్తి -సత్తెనపల్లి టౌన్

ఆత్మవిశ్వాసమే తమ ఏకైక ఆయుధం అని, అక్రమ లీజుతో తమ భవనంలో వ్యాపారం నిర్వహిస్తున్న పయనీర్ ఆటో మొబైల్స్ షాపు నిర్వాహకులు తక్షణమే ఖాళీ చేయిస్తామని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు సంఘ నాయకులు అన్నారు శనివారం. నాటికి వారు చేపట్టిన ధర్నా 11వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో పలువురు నాయకులు షాపు నిర్వాహకుల మొండి వైఖరిపై మండిపడ్డారు. ఈపోరాటాన్ని మరింత బలోపేతంగా వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళతామని,ప్రచారం నిర్వస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బి రామారావు , ఆర్ పురుషోత్తం, అంకాళ్ళ ప్రభుదాస్ , ఆర్ వెంకటేశ్వర్లు, భద్రయ్య,లక్ష్మీనారాయణ, శంగారం , లియోరాజు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఈనెల 20 నుండి నిర్వహిస్తున్న 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారంతో విజయవంతంగా ముగి శాయని కళాశాల సెక్రటరీ చెన్నుపాటి సత్యనారాయణ శనివారంతెలిపారు. శనివారం ముగింపు వారోత్స వాలలో భాగంగా కళాశాల విద్యార్థులు జొన్నలగడ్డ ( లో ఆరోగ్య అవగాహన ర్యాలీ చేపట్టడంతో పాటు గ్రామ ప్రజలకు ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివ స్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. యాంటీబయాటిక్స్ అధికంగా వాడకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీతో పాటు జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా తమ కళాశాల విద్యార్థులు 35 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. జొన్నలగడ్డలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని 100 మందికి పైగా వైద్య సేవలు పొందినట్లు పేర్కొన్నారు. వారోత్సవాల ప్రారంభోత్సవ వేడుకలు ప్రారంభం సందర్భంగా శ్రీ దత్త హాస్పిటల్స్ అధినేత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ గార్ల పాటి కృష్ణ కాంత్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. మంత్రు నాయక్ లు ముఖ్య అతిథిలుగా హాజ రయ్యారు. ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదాన చేసినట్లు వివరించారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ ఎస్ కేశవ్ ప్రసాదరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ అజయ్ బాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య అవగాహన ర్యాలీలో సిద్ధార్థ ఫార్మసీ విద్యార్థులు, మాట్లాడుతున్న డాక్టర్ జి. కృష్ణ కాంత్

# రెండ్రోజుల మహాధర్నా జయప్రదం చేయండి

**కొలనుకొండలో బైక్ ర్యాలీ - గుంటూరు, కాకుమానులో విస్తృత సమావేశం - చినకాకానిలో కరపత్రాలు పంపిణీ**

కొలను కొండలో బైకు ర్యాలీ

**ప్రజాశక్తి - పెదనందిపాడు :** 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపునిచ్చారు. శనివారం కాకు మానులో మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతాంగ హక్కులను కాలరాస్తున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టి ప్రజాధనాన్ని దోచి పెడుతున్నారని ఈ విధానాలను ప్రతిఘటించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని, పని ప్రదేశంలో భద్రతను కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగించాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకు ఈనెల విజయవాడలోని జింఖానా మైదానంలో జరిగే మహా ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కందుల శ్రీనివాసరావు, సిఐటియు మండల కమిటీ సభ్యులు నాగరాజ కుమారి, సంధ్యారాణి, సుగుణమ్మ, భవాని, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

కాకుమాను ప్రచారంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వై నేతాజీ, తదితరులు

**ప్రజాశక్తి-గుంటూరు :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయంతం చేయాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు కోరారు. శనివారం ధర్నా సన్నాహకంగా డొంకరోడ్డులో నిర్వహించిన అంగన్‌వాడీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఐసిడిఎస్ వ్యవస్థకు నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈనేపథ్యంలో విజయవాడలో జరిగే ధర్నాలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గళాన్ని వినిపించాలని కోరారు. డొంకరోడ్డు జోనల్ కార్యదర్శి రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మిరియమ్మ, శ్రీదేవి, రోజమ్మ, మల్లిక, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చినకాకానిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఈమని అప్పారావు తదితరులు

**ప్రజాశక్తి-గుంటూరు :** విజయవాడలో మహాధర్నా జయప్రదానికి సన్నాహకంగా శనివారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం తూర్పు నగర కమిటీ సమావేశం మైలా ముత్యాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు ప్రసంగించారు. సమావేశంలో నాయకులు టి.శ్రీనివాసరావు, సిహెచ్.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సారధి, వాసు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

**ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :** విజయవాడ లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలో కరపత్రాలు విస్తృతంగా పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల వల్ల వ్యవసాయంలో పనులు తగ్గిపోయి వ్యవసాయ కార్మికులు సుదూర ప్రాంతాలకు వలస పోతున్నారని తెలిపారు . వలసలు అరికట్టే దానికోసం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తే దానిని సైతం నిధులు కేటాయించకుండా నీరుగారుస్తున్నారని విమర్శించారు. నేడు గ్రామీణ ప్రాంతాలను మున్సిపాలిటీలో విలీనం చేసి వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం అమలు చేయకుండా చూస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హక్కులను కాపాడుకోవడం కోసం విజయవాడ నగరంలో జరిగే మహా ధర్నాను రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, కార్మికులు, పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు బి. బాబు వరప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి వి.పూర్ణయ్య, పలగాని సుబ్బారావు, ఐ .వెంక టేశ్వరరావు, మైలా శంకర్రావు, వెంకట మురళి, దానబోయిన ప్రహ్లాదుడు, గుర్రం పాపారావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్**

రైతాంగ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 27, 28 తేదీలలో విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. శనివారం ఎం టి ఎం సి పరిధిలోని తాడేపల్లి, కుంచనపల్లి, వడ్డేశ్వరం, కొలనుకొండ గ్రామాలలో రైతు, కార్మిక,కౌలు రైతు సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొలనుకొండ గ్రామంలో మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ప్రసంగించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చిందని, దేశవ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున మహా ఉద్యమం చేసి, నల్ల చట్టాలు వెనక్కి తీసుకునేలా పోరాటం చేశారన్నారు. నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, రైతులు, కౌలు రైతులు, కార్మికులు సామాన్య మధ్యతరగతి ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. 27, 28 తేదీలలో విజయవాడలోని జింఖానా గ్రౌండ్‌లో కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగు మహా ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రచార బైకు ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు బూరగ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, ఏఐటీయూసీ నాయకులు తుడిమెళ్ళ వెంకటయ్య, గుంటక సాంబిరెడ్డి, మానికొండ డాంగే, సిఐటియు నాయకులు బి దశరథరామి రెడ్డి, రైతు సంఘం తాడేపల్లి పట్టణ నాయకులు గోపాల రెడ్డి, దొంతి రెడ్డి బుల్లికోటిరెడ్డి, రాజధాని రైతు సంఘం నాయకులు ఎస్కే ఎర్రపీరు, పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-తాడేపల్లి**

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోడీని గద్దె దించితేనే దేశానికి రక్షణ అని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి చెప్పారు. ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. శనివారం ఉండవల్లిలోని మున్సిపల్ కార్మికుల మస్తర్ పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు వి.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. సోమ, మంగళవారాల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే మహాధర్నాకు తరలిరావాలని సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు కోరారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా 27, 28 తేదీల్లో జరిగే మహాధర్నాకు పారిశుధ్య కార్మికులతో పాటు మిగతా కార్మిక వర్గాన్ని కలుపుకుని హాజరుకావాలని కోరారు.

## ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసిన డిఐ ఖాసిం

**ప్రజాశక్తి-గుంటూరు**

స్థానిక ఏటి అగ్రహారంలోని ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి.ఖాసిం శనివారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలల రికార్డులు పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల రికార్డులు పక్కాగా నిర్వహించాలని, విద్యార్థులను సమ్మెటివ్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించి, తగు సూచనలు చేశారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఖాసిం

ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

## నగదు రహిత వైద్యం సక్రమంగా అమలు చేయాలి

**ప్రజాశక్తి-గుంటూరు**

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో నగదు రహిత వైద్యం అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. శనివారం సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, ఇతర నాయకులు ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో అన్ని రకాల జబ్బులకు నగదు రహిత వైద్యం అందించాలని, జిజిహెచ్‌లో ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్ కింద ఏర్పాటు చేసిన వార్డులో ప్రతిరోజూ డాక్టర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిజిహెచ్‌లో ఉద్యోగులు, పెన్షనర్లకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలందు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సమస్యలపై విజయ్ ప్రకాష్ స్పందిస్తూ అన్ని సమస్యలనూ పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.తొలుత నూతనంగా జిల్లా సమన్వయ కర్తగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విజయ్ ప్రకాష్‌ను నాయకులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్య దర్శులు దక్షిణామూర్తి, భరత్‌కుమార్, లక్ష్మీనారాయణ, నాగభూషణం, జిల్లా పెన్షనర్ల సంఘం కార్యదర్శి మత్తయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి హనుమంతరావు, ఉపాధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

## మహోన్నతం మన రాజ్యాంగం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు**

**ప్రజాశక్తి-గుంటూరు**

మాట్లాడుతున్న చైర్మన్ ఘంటా రామారావు

ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలలో మన దేశ రాజ్యాంగం మహోన్నతమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ లాడేను పురస్కరించుకుని శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఘంటా రామారావు మాట్లాడుతూ విద్యార్థులు న్యాయశాస్త్రాన్ని అభ్యసించి, సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం దక్కేలా కషి చేయాలన్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజు కొత్త విషయాలను, సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని అన్నారు. భారత పౌరుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడటానికి రాజ్యాంగంలో సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కు, దోపిడీను నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, విద్య, సాంస్కృతిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచి వీటి పరిరక్షణ బాధ్యతలను న్యాయస్థానాలకు అప్పగించిందన్నారు. ఢిల్లీ యూనివర్సిటీ ఆఫ్ లా అధ్యాపకులు డాక్టర్ పరిక్షైత్ సిరోహి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనని పేర్కొన్నారు. న్యాయవిద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతిరోజు సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నాయో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాది వత్తి సవాళ్లతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వలన న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు.కార్యక్రమంలో విజ్ఞాన్స్ వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో జరగనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ ఐ.ఎఫ్.ఎస్ అధికారి మోనాలిసా డెస్ కోరారు. స్థానిక పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యా లయంలో డాక్టర్ ఎస్. ఆర్ శంకర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతం చేసేందుకు సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా ఆమె జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో 60 రోజుల పాటు గ్రామ, పట్టణ స్థాయిలో ఈ కార్యక్రమం జరగ నుందని, ప్రజలతో వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించాలని 140 కోట్ల మంది జనాభా కలిగిన భారతదేశాన్ని 2047 నాటికి అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, 'వికసిత్ భారత్' గా రూపొందించడమే ప్రధాన మంత్రి లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను గ్రామ స్థాయి లోని ప్రజలకు అవగాహన కలిగించడం తద్వారా సంక్షేమ ఫలాలను పొందిన లబ్ధిదారుల కలిసి వారు పొందిన

సమావేశంలో మాట్లాడుతున్న మోనాలిసా డెన్

లబ్ధిని తెలుసుకోవడం, ఆ గ్రామంలో ఇంకా ఎవరైనా లబ్ధి పొందనివారు ఎవరైనా ఉంటే సంక్షేమ ఫలాలు పొందేలా చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్య మన్నారు.

ఆధునిక టెక్నాలజీ ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ ద్వారా భూసార పరీక్షలు చేపట్టి రైతులకు అధిక దిగుబడి సాధనకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. జిల్లా అధికారులంతా సమన్వయంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఆంఒ వినాయకం పాల్గొన్నారు.

# గురజాల నుండే పోటీ చేస్తా: ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గురజాల నియోజకవర్గం నుండి పోటీ చేసి 30 వేల మెజార్టీతో గెలుపొందుతానని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో గురజాల నియోజకవర్గం ప్రజలు తమకు ఒక అవకాశం ఇచ్చారని, గడిచిన 55 నెలల వ్యవధిలో ౧ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం పులివెందులకు పోటీగా జరుగుతుందన్నారు. గురజాల నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు శాశ్వత నిర్మాణాలు రోడ్లు బ్రిడ్జిలు మొత్తంగా కలిపి రూ.3471 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. గత పాలనలో కనీసం విద్యా వైద్య పరంగా ప్రజలకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని, కనీసం తాగునీరు కూడా అందజేయలేకపోయారని విమర్శించారు. గురజాల, దాచేపల్లి మున్సిపాలిటీగా అభివృద్ధి చేశామని పిడుగురాళ్లలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామని వచ్చే సంవత్సరం ఫిబ్రవరి కల్లా వైద్యశాల

ప్రారంభిస్తామని వచ్చే సంవత్సరం చివరికి మెడికల్ కళాశాల కూడా పూర్తి చేస్తామని చెప్పారు. డిసెంబర్‌లో బైపాస్ పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు. గురజాల నియోజకవర్గంలో భవిష్యత్తులో ఒక అగ్రికల్చర్ కాలేజీ పిడుగురాళ్లలో డిగ్రీ కాలేజీ దాచేపల్లి, పిడుగురాళ్ల మధ్యలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు,మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు,వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి జయాలోద్దీన్,పట్టణ అధ్యక్షులు చింతా రామారావు,వైయస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో లారీ క్లీనర్ మృతి

ప్రజాశక్తి-యడ్లపాడు

యడ్లపాడు ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్ వద్ద 16వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. గుంటూరు నుంచి కడపకు సబ్బుల లోడుతో లారీ వెళ్లోంది. కాలకృత్యాల నిమిత్తం ఎన్ఎస్ఎల్ వద్ద రోడ్డుపక్కన లారీని నిలిపారు. అదేమార్గంలో వేగంగా వస్తున్న ఉప్పుడు బియ్యం లోడుతో ఉన్న పదిటైర్ల లారీ ,సబ్బుల లారీని వెనక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఢీ కొట్టిన బియ్యపు లోడు లారీ క్లీనర్ తంబుదొరై(43) అక్కడికక్కడే మృతి చెందాడు.ఇతను తమిళనాడుకు చెందిన వ్యక్తి. యడ్లపాడు ఎస్ఐ పి .సురేష్ సంఘటన స్థలికి వెళ్లి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 27న పట్టుబడ్డ వాహనాలకు వేలం

ప్రజాశక్తి- కారంపూడి

వివిధ కేసుల్లో పట్టుబడి పోలీస్ స్టేషన్‌లో ఉన్న ద్విచక్ర వాహనాలు,ఆటోలు. కార్లను ఈ నెల 27వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్ నందు వేలంపాట నిర్వహిస్తున్నట్లు కారంపూడి ఎస్సై రామాంజనేయులు తెలిపారు ఆసక్తి కలిగిన వారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని అన్నారు. ఆయా వాహనాల వివరాలు తెలిపారు.

## వైసిపి జెండా దిమ్మ ధ్వంసం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

పుసులూరు ఎస్సీ కాలనీలో ఇటీవల నిర్మించిన వైసిపి జండా దిమ్మను 24వ తేదీ అర్ధరాత్రి ధ్వంసం చేశారు. ఈ మేరకు నిర్మాణదాత సుబ్బారావు శనివారం పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

## గొడవలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి-ఈపూరు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని గొడవలకు దూరంగా ఉండాలని వినుకొండ రూరల్ సీఐ యు సుధాకర్ రావు అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలవేళ కుటుంబాలను దష్టిలో ఉంచుకొని గొడవలకు దూరంగా ఉండాలని కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులు దష్టికి తేవాలన్నారు. ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గ్రామాలు అభివద్ధి దిశగా అడుగులు వేస్తాయని ఘర్షణ వాతావరణం మంచిది కాదన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న రూరల్ సిఐ యు సుధాకర్ రావు



## బొల్లవరంలో 'వైఎపినీడ్స్ జగన్'

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని బొల్లవరం గ్రామంలో శనివారం 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్ని బొల్లవరం సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డు ను అవిష్కారించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో వెసిపి మండల నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి,శిరిగిరి గోపాలరావు, బొల్లవరం సర్పంచ్ బద్దిగం పూజిత రామిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అన్నపురెడ్డి సాయిరెడ్డి,గ్రామ పెద్దలు నాయకులు బద్దిగం వెంకటరెడ్డి,రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి,మాదల ఉప సర్పంచ్ చిమటా శ్రీను పాల్గొన్నారు

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉదయ శంకర్

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ముప్పర ఉదయ శంకర్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు గంటా గోపి తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు మండలంలోని తమ్మవరానికి చెందిన ముప్పర ఉదయ్ శంకరును నియమించామన్నారు. నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి అహర్నిశలు కషి చేయాలని అన్నారు.

## 'కృష్ణవేణి'కుఎపిఎస్‌సిహెచ్ఈ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక కష్ణవేణి డిగ్రీ కళాశాలకు ఇటీవల న్యాక్ ఏ గ్రేడ్ వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ అండ్ డైరెక్టర్ క్యూ.ఏ.సి ప్రొఫెసర్ కె.రామమోహనరావు తమ కళాశాలకు శుభాకాంక్షలు తెలిపారని కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మౌలిక వసతులు, బోధన బోధనఉపకరణాలను క్షుణ్ణంగా పరిశీలించిన న్యాక్ బృందం తమ కళాశాలకు ఏ గ్రేడ్ ను ఎంపిక చేసిందన్నారు.

## మండల బిజెపి అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-నూజెండ్ల

నూజెండ్ల మండల అధ్యక్షుడిగా పగడాల లక్ష్మీ నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా జనరల్ సెక్రెటరీ మేడం రమేష్, వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి లెనిన్ కుమార్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

## జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం జిల్లా అధ్యక్షులుగా చిల్లాపల్లి సత్యం

ప్రజాశక్తి-పెదకూరపాడు

జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గా చిల్లాపల్లి సత్యం కు రాష్ట్ర అధ్యక్షులు బుషింగప్ప చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. పెదకూరపాడు మండలంలోని లగడపాడు గ్రామానికి చెందిన సత్యాన్ని పదవి వరించింది. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో చేనేత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ అధ్యక్షులుగా ఆయన పనిచేశారు.

## రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక విధులపై అవగాహన ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మిషన్ శోభకృత్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వినూత్న కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ప్రతి పౌరుడు, విద్యార్థినీ విద్యార్థులకు రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక విధులపై అవగాహన కల్పించే విధంగా జిల్లాలో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిషన్ శోభకృత్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభించి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలలో రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక విధుల పై బోర్డులను ఏర్పాటు చేయాలని మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అదే రోజున రాజ్యాంగ పీఠిక ప్రాథమిక విధులు బోర్డులు ఎదుట నిలబడి అధికారులు వాటిని చదివేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యేలా రాజ్యాంగ పీఠిక ప్రాథమిక విధులపై వివరించి ప్రతిజ్ఞలు చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పీఠికలోని అంశాలను, ప్రాథమిక విధులను అర్థం చేసుకొని తదనుగుణంగా నిబద్ధతో వాటిని పాటించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రక్రియ వచ్చే ఏడాది జనవరి 26 వరకు నిరంతరం కొనసాగాలని కలెక్టర్ ఆదేశించారు.

## సురభి యశస్వికి సత్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రాజ్యాంగ దినో త్సవ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాకాని సుధాకర్ అధ్యక్షత వహించారు. హైదరాబాద్ లోని బ్రెయిన్ఓవిజన్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ లో క్లౌడ్ అండ్ డేటా సైన్స్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సురభి యశస్వి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించి ప్రమాణం చేయించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ క్లౌడ్ కంప్యూటర్ టెక్నాలజీకి అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఎలా ఒక అప్లికేషన్ క్రియేట్ చేయాలి ఎలా డిప్లయ్ చేయాలి వంటి సాంకేతికత అవగాహన అంశాల గురించి మాట్లాడారు. అనంతరం సురభి యశస్విని ప్రిన్సిపాల్, విద్యార్థులు, సిబ్బంది సత్కరించారు.

## చంద్రాజుపాలెంలో వరి పైరు పరిశీలన

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో వరి పైరు ను మండల వ్యవసాయ అధికారి డి. క్రిష్ణయ్య సందర్శించడం జరిగినది. వరిలో అగ్గి తెగులు కు సంబంధించి నూలు కండె ఆకారం మచ్చలు ఆకులపై,ఆకు చివరలు బ్యాక్టీరియా ఆశించి ఎండు ట గమనించారు. నివారణకు గాను ట్రై సైక్లజోలు 120 గ్రాములు మరియు 20గ్రాముల స్ట్రెప్టో సైక్లిన్ ఎకరాకు చొప్పున మధ్యాన్నం 3 గంటల తరువాత పిచికారీ చేసుకోవాలని నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికముగా ఆపాలని సూచించారు. పూత దశలో ఉన్న వరిలో రసాయనాలు ఉదయం 8 గంటల నుండి 11.00 మధ్య పిచికారి చేయకూడదని తెలిపారు.

# కుంటి సాకులతో కాలయాపన

- కౌలు రాదు... ఉపాధి లేదు
- రాజధాని అసైన్డ్ రైతుల ఆవేదన
- రెండేళ్లుగా సొమ్ము చెల్లించని అధికారులు

ప్రజాశక్తి - తుళ్లూరు

**'రాజధాని నిర్మాణానికి ఉన్న కొద్దిపాటి భూములు ఇచ్చాం.. సిఐడి విచారణ పేరుతో ప్రభుత్వం కౌలు చెల్లించకుండా కాలయాపన చేస్తోంది.. ఎన్నోమార్లు సిఆర్‌డిఎ అధికారులను కలిశాం.. నిరసనలు, ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపట్టాం.. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. మా వేదన అరణ్య రోదనగా ఉందని..' అసైన్డ్ రైతులు వాపోతున్నారు. కౌలూ రాక, నిర్మాణపనులు నిలిచి పోవడంతో ఉపాధిలేక కుటుంబ జీవనం అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

విజయవాడ సిఆర్‌డిఎ వద్ద అసైన్డ్ రైతుల ఆందోళన( ఫైల్ ఫోటో)

రాజధాని ప్రాంతంలో సుమారు 3 వేల మంది అసైన్డ్ రైతులున్నారు. వీరంతా నిరుపేదలు. దళితులు, ఇతర సామాజిక తరగతులకు చెందినవారున్నారు. తమకున్న 30,50 సెంట్ల భూమిని రాజధాని నిర్మాణానికి ఇచ్చారు. పట్టా భూములకు కౌలు ఎకరానికి రూ 30 వేలు, జరీబు భూములకు రూ 50 వేలు, మెట్ట ప్రాంతం అసైన్డ్ భూములకు రూ 30 వేలు, అసైన్డ్ జరీబు భూములకు రూ 50 వేలు కౌలుగా టిడిపి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఏటా కౌలుకు 10 శాతం అదనంగా చెల్లించడం జరుగుతోంది. టిడిపి హయాంలో నాలుగేళ్ల పాటు కౌలు అందింది. ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం మొదటి మూడేళ్ల కౌలు చెల్లించి అసైన్డ్ భూముల్లో అవకతవకలు జరిగాయంటూ సిఐడి విచారణ పేరుతో రెండేళ్ల దాటినా కౌలు సొమ్ము జమ చేయడం లేదని అసైన్డ్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంక ప్రాంతంలోని (జరీబు భూములు) కొంతమంది అసైన్డ్ రైతులు తమకు మూడేళ్ల నుంచి కౌలు చెల్లించడం లేదని చెబుతున్నారు. సిఐడి విచారణ జరుగుతోందని, వివాదాలలో లేని అసైన్డ్ భూములకు కౌలు చెల్లిస్తామని గతేడాది జూలై 4 న దొండపాడు దగ్గర పిచికల పాలెంలో జోన్ - 4లో మౌలిక సదుపాయాల కల్పనకు భూమిపూజ సందర్భంగా సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ చెప్పారని, రెండేళ్ల దాటినా కౌలు సొమ్ము దక్కలేదని మండి పడుతున్నారు. సిఐడి విచారణలో 1751 ఎకరాల అసైన్డ్ భూములకు చెందిన ఒరిజినల్ లేదా సర్టిఫైడ్ కాపీలు సంబంధిత ఫైల్‌లో లేనందున అసైన్మెంట్ వివరాలను ధవీకరించాలని కోరుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఈ ఏడాది జూలై 7 న లేఖ పంపడం జరిగిందని, అప్పటి నుండి రకరకాల ప్రకటనలతో సరిపుచ్చుతున్నారని రైతులు వాపోతున్నారు. కౌలు ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం కావాలనే ఇదిగో.. అదిగో అంటూ కాలయాపన చేస్తోందని అసైన్డ్ రైతులు జొన్నకూటి ఏడుకొండలు, మేరిగ నాగేశ్వరరావు, అంకం సువర్ణ కమల, శానం జక్రయ్య ఆవేదన వ్యక్తంచేశారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో దీక్షారంబ్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం నూతన విద్యార్థులకు స్వాగతం పలికే దీక్షారంబ్ 2023-24 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యావేత్త, కమ్యూనిటీ బిల్డర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ చిగురుపాటి మాట్లాడుతూ అభివద్ధి చెందుతున్న భారతదేశంలో అన్ని రంగాలలో తొలి అడుగులు మహిళలవేనని చెప్పారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే మూడు తరాలు అభివద్ధి చెందుతాయన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం,

మాట్లాడుతున్న నరేష్ చిగురుపాటి

ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అవాంతరాలను అధిగమిస్తూ, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియజేశారు.సుప్రీంకోర్టు న్యాయవాది, మన్నవ ఆర్.కె.యం.షోడేకర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలకు దూరంగా తమ ముందున్న బాధ్యతలను గుర్తెరిగి రాణించాలని చెప్పారు. ఏడవ అడిషనల్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.జోత్స్న మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ మహిళా కళాశాల తనలాంటి వేలాదిమంది జీవితాలలో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆర్.జోత్స్నకుమారి అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ కె.సుబ్బరత్నం, ప్రెసిడెంట్ కె.ప్రియశ్రీ పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

## చిప్స్‌లో ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో వారం రోజులపాటు నిర్వహించిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యాధర తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆరోగ్యాన్ని కాపాడుకునే పద్ధతుల గురించి డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ ఎడ్యుకేషన్‌తో కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రెడ్డీస్ లేబొరేటరీ ఎడ్యుకేషనల్ బాడీ మెంబర్ డాక్టర్ పి.ఉమాశంకర్ పాల్గొని ప్రసంగించారు. అలాగే శివారు డెంటల్ కాలేజి విద్యార్థులకు ఔషధ మొక్కలపై అవగాహన, వాటి పనితీరు గురించి వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి ఆవరణలో నూతన విద్యార్థులకు బ్లడ్‌గ్రూప్, మధుమేహ టెస్టులు నిర్వహించారు. యాంటీ మైక్రోబియల్ స్టెవార్డుషిప్‌పై డాక్టర్ ఎస్.కురువిళ్ల, ఇన్ఫెక్షియస్ డిసీస్ ఫార్మసిస్ట్, జెఎస్‌ఎస్ హాస్పిటల్స్ మైసూర్ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫార్మసీ, దాని ప్రాధాన్యతను తెలియజేస్తూ ఓబులునాయుడుపాలెం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## చలపతి ఫార్మసీలో ..

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో ఇస్పార్ ఇండియా అమరావతి, ఇస్పార్ ఏఎన్‌యు స్టూడెంట్ ఛాప్టర్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సంయుక్తంగా ' జాయిన్ ఫార్మసిస్ట్ టు ఎన్స్యూర్ పేషెంట్ సేఫ్టీ' అనే అంశంపై నిర్వహించిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ వైద్యులు రోగి రుగ్మతలను గుర్తించి ఔషదాలు సూచిస్తారని, ఆ తర్వాత ఔషధాల వినియోగం, ఉపయోగాలను రోగికి వివరించే బాధ్యత ఫార్మసిస్ట్‌పై ఉంటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న చిప్స్ ఫార్మసీ విద్యార్థులు

## నేడు గుండె జబ్బులపై ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేట 15/1 , కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో నేడు 'గుండె జబ్బులు-ముందస్తు జాగ్రత్తలు-చికిత్స' అనే అంశంపై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రముఖ కార్డియా లజిస్ట్ డాక్టర్ హరిత ప్రధాన వక్తగా పాల్గొంటారని, కావున ఆరోగ్యాభిలాషులు అందరూ ఈ సభలో పాల్గొని వినియోగించుకోవాలని కోరారు.

## 5న మంగళగిరిలో సత్యాగ్రహ దీక్ష

**అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కరించాలి : సిపిఐ**

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తాను అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ పూర్తిగా డబ్బులు చెల్లిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడం తిప్పారని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ విమర్శించారు. మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాన్ని మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి పేర్ల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న

అసోసియేషన్ మంగళగిరి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అసోసియేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక మోసపూరిత వాగ్దానాలతో అందరినీ మోసం చేస్తూ అగ్రిగోల్డ్ బాధితులను కూడా మోసం చేస్తూ వచ్చారని వారు మండిపడ్డారు. గత తొమ్మిది సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీ అండదండలతో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని అనేక శాంతియుత పోరాటాలుచేస్తున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీక్ష శిబిరానికి వచ్చి వారం రోజుల్లో రూ.1182 కోట్లను ఆరు నెలల్లో మిగిలిన వారందరికీ వడ్డీతో సహా ఇస్తానని కోర్టు సంగతి యాజమాన్యం సంగతి తాను చూసుకుంటానని చెప్పి మాట తప్పారని అన్నారు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చక్రధర్ బాబు, భాస్కరరావు,అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో అతిధులు

## ముగిసిన 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్‌ఎన్ ఫార్మసీ కళాశాల్లో ఈనెల 19 నుంచి ప్రారంభమైన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్, అసోసియేషన్ స్టూడెంట్స్ ఫోరం, అసోసియేషన్ రాష్ట్ర శాఖ సంయుక్తంగా నిర్వహించిన వారోత్సవాల ముగింపు సభలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులు 11 రకాల కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్యంగా వారోత్సవాలలో విద్యార్థులు ఇపోస్టర్ ప్రెజెంటేషన్, ఫేషెంట్ కౌన్సిలింగ్, బ్లడ్ డొనేషన్ వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఏఎస్‌ఎన్ చాప్టర్ మెంటార్ పై.ఫణికృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ టీమ్ కోఆర్డినేటర్స్ కల్యాణ చక్రవర్తి, డాక్టర్ జ్యోతిబసు, స్టూడెంట్ ఫోరం ప్రెసిడెంట్ సునీల్‌కుమార్, ఎడిటర్ షాలేమురాజు, ట్రేసర్ వెంకటప్రసాద్, సభ్యులు సుష్మ, గీత, హిమజ, సుప్రియ, రోహిత్, దిలీప్, ఫార్మా డి విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ విస్తృత పర్యటన

ప్రజాశక్తి - మంగళగిరి

ఎంటిఎంసి పరిధిలో అభివృద్ధిపనులను శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు అధికారులతో కలిసి పరిశీలించారు. కొప్పురావూరు కాలనీలో రూ.20లక్షలతో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మాణం జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్ల నిర్మాణ పనులను ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేయాలని, పూర్తి నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు, కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు వారు సూచించారు. అనంతరం పెదకోనేరు అభివృద్ధిపనులను, పాత బస్టాండ్ ఆవరణలో తుది దశకు చేరుకున్న చేతన బజారు పనులను ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి, నగరపాలక సంస్థ డిఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్ పాల్గొన్నారు.

## 1న పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) 23వ ఉమ్మడి గుంటూరు జిల్లా మహాసభను డిసెంబర్ 1న గుంటూరులో స్థానిక అరండల్ పేట 10/3లోని ఆర్యసమాజ్ భవనంలో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, జిల్లా నాయకులు మనోజ్ కుమార్ తెలిపారు. శనివారం మహాసభ కరపత్రాన్ని ఏసీ కాలేజీ వద్ద ఆవిష్కరించారు. ఈ మహాసభలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాజీ, మోహన్, ఆనంద్, అఖిల్, భాను పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో డాక్టర్ వై.షేక్‌కు పతకం

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ డాక్టర్స్ ఒలంపియాడ్-2023లో గుంటూరు నగరానికి చెందిన డాక్టర్ వై.షేక్‌కు సిల్వర్ మెడల్ దక్కింది. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న నేషనల్ డాక్టర్స్ ఒలంపియాడ్ లాంగ్ టెన్నిస్‌లో ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వై.షేక్ సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం హాస్పిటల్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ డాక్టర్స్ ఒలంపియాడ్ 2023 టెన్నిస్ ఫైనల్ డబుల్స్‌లో కాకినాడకు చెందిన డాక్టర్ గిరితో తలపడి రన్నర్‌గా నిలిచినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆటలు, వ్యాయామాన్ని రోజువారీ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, విద్యార్థులను ఆటలవైపు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆర్‌విఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థి దశ కీలకమని, జీవితంలో కళాశాల విద్యా సమయం మధుర జ్ఞాపకాలు నింపే విధంగా ఉండాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. 2023-24 విద్యా సంత్సరానికి బి.టెక్, ఎం.టెక్, ఎంబిఎ, ఎంసిఎలలో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు శనివారం స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల విద్యార్థులు గీతాలాపన, భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్, సోలో అండ్ గ్రూప్ డ్యాన్స్, మిమిక్రీ వంటి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాలలోని సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ఉన్నత స్థానాలకు చేరాలని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## చలపతి కాలేజికి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ తెలిపారు. ఇండస్ట్రియల్ స్కిల్స్ వర్చువల్ ఇంటర్న్‌షిప్‌తో తమ కళాశాలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డులు వరించా యన్నారు. ఈ అవార్డులు ఎఐసిటిఈ ఎడ్యు స్కిల్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లాం చలపతి ఇంజినీరింగ్ కాలేజికి 'కరిక్యు లమ్ ఇంటిగ్రేటెషన్ అవార్డు-2023', 'బెస్ట్ పెర్ఫార్మింగ్ అవార్డు-2023' దక్కాయి. జాతీయ స్థాయిలో ఈ రెండు అవార్డులను ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ అందు కున్నారు. తమ కళాశాల ఆలిండియా వర్చువల్ ఇంటర్న్‌షిప్-2023 ర్యాంకింగ్స్‌లో 16వ స్థానాన్ని దక్కించుకుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎఐసిటిఇ ఎడ్యుస్కిల్స్ ఇంటర్న్‌షిప్‌లను అధిక సంఖ్యలో అందించిన కళాశాలగా ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నట్లు వివరించారు. అదే విధంగా ఎడ్యుస్కిల్స్‌కు తమ కళాశాల అందచేసిన సేవలకు సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ ధ్రువపత్రం అందుకున్నామన్నారు. కళాశాల పలు అవార్డులు దక్కించుకున్న సందర్భంగా కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.తిరుపతినాయుడు ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

## ప్లాస్టిక్ రహితంగా వర్సిటీ : విసి

**ప్రజాశక్తి - ఎ ఎన్ యు :** ప్లాస్టిక్ వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పర్యావరణ పరిసరాల పరిశుభ్రత మానవుని కనీస బాధ్యత అని ప్లాస్టిక్ రహిత యూనివర్సిటీగా ఏ ఎన్ యును తీర్చిదిద్దాలని వీసి ఆచార్య పి. రాజశేఖర్ సూచించారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన కార్యక్రమంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, సైన్స్, కళాశాలల విద్యార్థులు 150 మంది పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రోడ్లు పక్కన ఆఫీసుల పక్కన ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా,,డి. రవి శంకర్ రెడ్డి ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు డాక్టర్ సి.హెచ్. రవికుమార్ డాక్టర్ పి. యుగంధర్ రెడ్డి డాక్టర్ డి. శ్రీనివాసరావు, యూనివర్సిటీ ఇంజనీరు డి. ఎ. కుమార్ రాజు, ఎన్ ఎస్ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కెఎల్‌యు 13వ స్నాతకోత్సవం

- సినీ నటులు మురళీమోహన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం
- 4465 మంది కెఎల్‌యు విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం
- 38 మందికి బంగారు పతకాలు
- 41 మందికి రజిత పతకాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కోవిడ్ 19 ఇప్పటికీ మనతోనే కలిసి ప్రయాణం చేస్తుందని ప్రపంచ సైన్స్ అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం అన్నారు. శనివారం కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ13వ స్నాతకోత్సవం వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆమె విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో జరిగిన ఈ వేడుకకు వేలాదిగా విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం, గౌరవ అతిథులు డాక్టర్ సి ఎన్ ఆర్ రావు, అతిథి ప్రొఫెసర్ జి.యు.కులకర్ణి, సినీ నటుడు ఎం. మురళీ మోహన్‌కు కెఎల్ డీమ్డ్ యూని వర్సిటీ తరుపున చాన్సలర్ డాక్టర్ కోనేరు సత్యన్నారాయణ గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం మాట్లాడుతూ కోవిడ్ 19 మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మానవాళి పరస్పర అనుబంధాన్ని దెబ్బతీసిం దన్నారు. అదే సమయంలో సైన్స్ పరంగా ఒకరితో మరొకరు కలిసి భాగ స్వామ్య ంతో పరిశోధనలు చేయాడానికి పురిగొల్పిందన్నారు. ప్రొఫెసర్ జి యు కలకర్ణి మాట్లాడుతు అత్యున్నత విద్య కేవలం మనకు సమాచారాన్ని అందించడమే కాకుండా జీవితాన్ని అన్ని అస్తిత్వాలతో సామరస్యంగా ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీ మోహన్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగింది ఏలూరు జిల్లాలోని చాటపర్రు గ్రామమని తెలిపారు. పది మందికి సాయం చేయడంలో కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది అని అన్నారు. నాటకరంగంపై మక్కువ పెంచుకున్న తాను విజయవాడలోని నటరాజ కళా మండలితో కలిసి స్టేజ్ డ్రామాలలో చురుకుగా పాల్గొనే వాడినని, అనుకోకుండా సినీ రంగంలోకి ప్రవేశించినట్లు తెలిపారు. జయభేరి బ్యానర్ ను స్థాపించి దాని ద్వారా 25 చిత్రాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. చాన్సలర్ , చైర్మన్ డాక్టర్ కోనేరు సత్యన్నారాయణ మాట్లాడుతు ఈ ఏడాది 4465 విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తున్నామని, 219 మంది పి. హెచ్. డి, 449 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్, 3 వేల 797 మంది గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 38 మంది విద్యార్థులకు బంగారు, 41 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు.

## ఓటర్ల జాబితాలపై వివాదాలు

వీక్షణం

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఓటర్ల జాబితాల్లో మార్పులు, చేర్పులపై అనేక వివాదాలు చుట్టు ముడుతున్నాయి. ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లఘించి టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని ఆపార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. టిడిపి హయంలోనే పెద్ద ఎత్తున బోగస్ ఓట్లను చేర్చారని పరిశీలించి వాటిని తొలగిస్తున్నారని వైసిపి నాయకులు చెబుతున్నారు. ఈ అంశంలో అధికారులపై వత్తిడి పెరుగుతుంది. పరస్పర ఫిర్యాదులతో ఉద్యోగులు ఇబ్బందికి గురవుతున్నారు. ఎమ్మెల్యేలు నంబూరు శంకరరావు, మద్దాలి గిరి అధికారులతో మాట్లాడి టిడిపి ఓట్ల తొలగింపునకు జరిపిన మంతనాలకు సంబంధించిన ఆడియోలను, వాట్సాప్ గ్రూపులో చాటింగ్ అంశాలను టిడిపి నాయకులు కొమ్మాలపాటి శ్రీధర్, కోవెలమూడి రవీంద్ర ఇప్పటికే విడుదల చేశారు. కోవెలమూడి రవీంద్ర విడుదల చేసిన చాటింగ్ అంశాలు బోగస్ అని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మద్దాలి గిరి,మేయర్ కావటి మనోహర్ నాయుడు ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసం ఓటర్ల జాబితాలే కీలకం కావడంతో వైసిపి, టిడిపి నాయకులు గత వారం రోజులుగా ఓటర్ల జాబితాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. టిడిపి, వైసిపి వత్తిడితో నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌వో)లు ఫారం-6, ఫారం-7 దరఖాస్తులను భారీగా స్వీకరిస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గం అత్తలూరులో 130, ఉంగుటూరులో 83 మంది స్థానికంగా ఉండటం లేదని ఓటర్ల జాబితాల నుంచి తొలగించారని ఆరోపిస్తూ ఆయా గ్రామాల ప్రజలు మూడు రోజులక్రితం తహశీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లినా స్థానికంగా ఉండటం లేదంటూ టిడిపి వారి ఓట్లను తొలగిస్తున్నారని ఫిర్యాదులు వెల్లు వెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వేమూరు నియోజకవర్గం చుండూరు తహశీల్దార్‌ను సస్పెండ్ చేశారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోను ఇదే తరహా ఫిర్యాదులు అధికారులకు అందుతున్నాయి. తెనాలిలో ఒకే డోరు నెంబరుతో 1100 ఇళ్ల పరిధిలో 16 వేల ఓట్లు ఉన్నాయి. వీటి పరిశీలన అధికారులకు శిరోభారంగా మారింది. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఓటర్లజాబితాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, కొత్త ఓటర్లుగా చేరేందుకు ఫారం-6 సమర్పించినా ఓట్లు ఇవ్వడంలేదని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఎవరికి వారు తమ ఓటు ఉందో లేదో తెలుసుకు నేందుకు ఓటర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అధికారులు కిందిస్థాయి సిబ్బందిపై వత్తిడి తెచ్చి అధికార పార్టీ నాయకుల సిఫార్సుల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని ఉద్యోగ వర్గాల్లో విమర్శలు వస్తున్నాయి. వాలంటీర్లను కూడా ఓట్ల తొలగింపునకు వినియోగిస్తున్నారని టిడిపి ఆరోపిస్తోంది. గుంటూరులో ఎమ్మెల్యే మద్దాలి గిరి, ఇతర వైసిపి నాయకులు తమ పార్టీకి చెందిన 20 వేల ఓట్ల తొలగింపునకు ప్రయత్నిస్తున్నారని కోవెలమూడి రవీంద్ర ఆరోపించారు. అయితే టిడిపి నాయకులు కూడా బోగస్ ఓట్లను చేరుస్తున్నారని ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆదివారం రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఓటర్ల జాబితాల్లో అక్రమాలను నిరోధించాలని జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ,విజయవాడ మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్ ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ ఎన్ .రంగయ్య కలిసి రాష్ట్రంలో ఓటర్ల జాబితా సక్రమంగా రూపొందించాలని కోరారు.

(ఎ.వి.డి.శర్మ)

## సాహిత్య కృషీవలుడు విజయ్ కోగంటి

### పుస్తకావిష్కరణ సభలో డాక్టర్ పాపినేని శివశంకర్

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న పాపినేని శివశంకర్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యారంగంలో రాణిస్తూ ఆంగ్ల, తెలుగు భాషా సాహిత్య రంగాలలో తనదైన ముద్ర వేస్తున్న డాక్టర్ విజయ్ కోగంటి ద్విభాషా సాహిత్య కృషివలుడని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అరండల్ పేట అవగాహన సంస్థ కార్యాలయంలో అభ్యుదయ రచయితల సంఘం, అవగాహన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విజయ్ కోగంటి రచించిన పైనాపిల్ జామ్ (కథలు) పుస్తకాన్ని డాక్టర్ పాపినేని శివశంకర్, "ది స్పారో అండ్ ది కెనాన్" (ది కలెక్షన్ ఆఫ్ పోయెమ్స్) పుస్తకాన్ని రావెల సాంబశివరావు ఆవిష్కరించారు. సాహితీవేత్త కాట్రగడ్డ దయానంద్ పుస్తక సమీక్ష చేశారు. కార్యక్రమంలో పెనుమాక నాగేశ్వరరావు, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, అరసం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపు రాజకీయ కుట్రే : టిడిపి

**ప్రజాశక్తి-దుగ్గిరాల**

ఒకే బూత్‌లో తమ పార్టీకి చెందిన 44 మంది ఓటర్లను తొలగించమని వైసిపి వారు ఫారం 7 ద్వారా కోరడం కేవలం రాజకీయపరంగా జరుగుతున్న కుట్రే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని బూత్ నెంబర్ 253 లో ఈ ఓట్లు తొలగించమని వైసిపి కార్యకర్త రాతపూర్వకంగా కోరడం జరిగింది. దీనితో రెవెన్యూ శాఖ అధికారులు వారిని సంజాయిషీ కోసం శనివారం తహశీల్దార్ కార్యాలయానికి పిలిచారు. వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా కార్యాలయానికి వెళ్లారు. మంగళగిరి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ అధికారి ఎ.లక్ష్మీకుమారిని కలిసి వ్యాపార, ఉద్యోగరీత్యా వెళ్లి వస్తున్న వారి ఓట్లు తొలిగింపు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ఆధార్ స్థిర నివాసం ఆస్తులు ఇక్కడే ఉన్నాయని, అయిన వారి ఓట్లు ఎలా తొలగిస్తారని ప్రశ్నిచారు. గతంలో వారి ఓట్లు తొలగించము అని చెప్పి ఉన్నారు .మళ్ళీ ఇప్పుడు తిరిగి విచారణకు పిలిపించటం అనేక అనుమానాలకు దారి తీస్తోందని అన్నారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు, బిఎల్‌ఒలు కుమ్మకయ్యారని ఆరోపించారు. గ్రామంలో ఇటువంటి పరిస్థితులు ఎన్నడూ లేవని చెప్పారు. ఓటర్లకు అన్యాయం జరిగితే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని, న్యాయ స్థానాన్ని ఆశ్రయయిస్తామని వెంకటరావు అన్నారు. సానుకూలంగా స్పందించి ఓట్లు తొలిగించవద్దని అధికారిని కోరారు.

ఈ విషయమై ఎలక్ట్రోరల్ అధికారి ఎ.లక్ష్మీకుమారి వివరణ ఇస్తూ సక్రమంగా విచారణ నిర్వహించి సంతృప్తి చెందితేనే టిడిపి వారి ఓట్లు తొలగిస్తామని, ఫిర్యాదు చేసినంత మాత్రాన తొలగించమని స్పష్టం చేశారు. కమిటీ ద్వారా విచారణ జరిపిస్తామన్నారు. తప్పుడు ఫిర్యాదు చేసినట్లు రుజువైతే ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఒకే వ్యక్తి ఒకేరోజు 44 మందిపై ఫిర్యాదు చేయటం గురించి అడగగా ఒక వ్యక్తి రోజుకు పది మందిపై మాత్రమే ఫిర్యాదు చేయవచ్చని వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు నరసింహారావు, పర్వతనేని హర్ష, ఎన్.చిరంజీవి , ఉన్నం బాబురావు నాయుడు, నిమ్మగడ్డ నాని, బ్రహ్మం సాయి జనార్ధన్ పాల్గొన్నారు.

ఎలక్ట్రోరల్ అధికారితో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

## కరపత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

కార్మికవర్గ, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే మహాధర్నాలో రైతులు,కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి యం హరి పోతురాజు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలో విస్తృతంగా కరపత్రాలు పంపిణీ చేశారు. అందులో భాగంగా స్థానిక మార్కెట్ యార్డు ముఠా కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరిపోతురాజు మాట్లాడుతూ ఢిల్లీ లో రైతుల పోరాటానికి తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలకు మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేస్తామని, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు వెనక్కి తీసుకొంటామని ,హామీలను అమలు చేయాలని మొదలై సమస్యలను పరిష్కరించాలని కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కు పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జెడా రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు విగ్రహావిష్కరణ

**ప్రజాశక్తి-తాడేపల్లి**

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని శనివారం సాయంత్రం రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు విలువులు, విశ్వసనీయతకు నిదర్శనమని కొనియాడారు. ఆయన ఆదర్శం నేటి యువతరం పునికిపుచ్చుకోవాలని కోరారు. ప్రకాశం పంతులు వంటి మహనీయులు నేడు దేశానికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఎం.మల్లేశ్వరరావు, డి.వేణుగోపాలసోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజు, ఎం.భాగ్యలక్ష్మి, ఎ.రాజేష్, కమిషనర్ నిర్మల్‌కుమార్, అడిషనల్ కమిషనర్ హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, డిఇ కృష్ణారెడ్డి, ఎఇ కిషోర్, హ్యాండ్లూమ్ ఎడి వనజ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

## మండలంలో అభివృద్ధి పనులకు స్థాపన

**ప్రజాశక్తి, పెదకాకాని రూరల్**

మండల పరిధిలోని ఆగతవరపాడు గ్రామంలో రూ.42 లక్షల వ్యయంతోవాటర్ ట్యాంక్, వెనిగండ్ల గ్రామంలో రూ.52.60 లక్షలతో వాటర్ ట్యాంక్, పెదకాకాని వెంగళరావు నగర్ లో కోటి 25 లక్షలుతో వాటర్ ట్యాంక్ శనివారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి, జడ్పిటిసి సభ్యురాలు గోళ్ళ జ్యోతి పాల్గొన్నారు.

## 230 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

గుంటూరు ఎటి అగ్రహారం 19వ లైనులోని ఒక రేషన్ డీలర్ 230 బస్తాల బియ్యం అక్రమంగా నిల్వ ఉంచగా, వీటిని విజిలెన్సు అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. రికార్డులు తనిఖీ చేయగా ఉండాల్సిన 100 బస్తాల కన్నా అదనంగా మరో 130 బస్తాల నిల్వ ఉన్నట్టు గుర్తించారు. డీలర్‌పై కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. తని ఖీలలో విజిలెన్సు ఇన్స్పెక్టర్స్ ఎ.శ్రీహరి రావు, ఎస్. శ్రీనివాసులు రెడ్డి, తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, స్థానిక పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## 80 గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

గుంటూరు నగరంపాలెం "చౌకింగ్ హోటల్" వద్ద గ్యాస్ సిలిండర్ల లోడ్ తో వున్న లారీని ఆదివారం విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీ చేయగా నకిలీ చిరునామాలతో డెలివరీ చలానాలు కనుగొన్నారు. వాహనంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దుర్గా సాయి గ్యాస్ ఏజెన్సీ (సూపర్ గ్యాస్ ) విజయవాడ వారివిగా గుర్తించారు. ఈవాహనములో గ్యాస్ కిట్టు, వేయింగ్ మిషన్, అగ్ని ప్రమాదనిరోధక పరికరాలులేవు. వాహనంలో గ్యాస్ సిలిండర్లు ఓవర్ లోడ్ తో ఉన్నట్లు కూడా కనుగొన్నారు. వాహనములోని 71 ఫుల్ గ్యాస్ సిలిండర్లు. 9 ఖాళీ సిలిండర్లు మొత్తం 80 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. గుంటూరు అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారిని నిత్యావసర సరుకుల చట్టం 6ఏ కింద క్రింద కేసులు నమోదు చేయవలసినదిగా విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి, తహశీల్దార్ కె.నాగ మల్లేశ్వర రావు, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి పాల్గొన్నారు.

## మరో సారి ట్రూఅప్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

వాపో తున్నారు. గతంలో విద్యుత్ యూనిట్ ధరను పెంచేవారు. మూడేళ్ల నుంచి యూనిట్ ధరను పెంచకుండా ప్రజలకు తెలియకుండా అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. దీని వల్ల ప్రతి వినియోగదారుడిపై భారం తప్పడంలేదు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యాపారసంస్థలు విద్యుత్ చార్జీలభారం భరించలేక ఉత్పత్తుల ధరలను భారీగా పెంచుతున్నారు. ఈ రూపంలోకూడా వినియోగదారులపై అదనపు భారం పెరుగుతోంది.

## 6వ రోజుకు గుంటూరు ఛానల్ పొడిగింపు నిరసన దీక్షలు

**ప్రజాశక్తి - పెదనందిపాడు**

నల్లమడ రైతు సంఘం అధ్వర్యంలో గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపునకు, నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో కొనసాగిస్తున్న నిరసన దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ నిరసనను ఉద్దేశించి నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహన్రావు మాట్లాడుతూ 50వేల ఎకరాలకు సాగునీరు, 50 గ్రామాల ప్రజలకు తాగునీరు లభించే ఈ కీలకమైన ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వం నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అప్పటివరకు పోరాటం తప్ప మరో దారి లేదన్నారు. ఈ నిరసన దీక్షకు మహిళా రైతుల కూడా పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలుపుతున్నారని వారిని అభినందించారు. నిరసన దీక్షలో కూర్చున్న రైతులు, నాయకులు కోటా హరిబాబు, యార్లగడ్డ అంకమ్మ చౌదరి, కొల్లా శ్రీరామ ప్రసాద్ , గడ్డిపాటి శ్రీనివాసరావు, నరసింహం, ప్రొఫెసర్ విజయకుమార్ , గోవాడ సత్యనారాయణ , దొడ్డపనేని సుబ్బారావు , కాట్రగడ్డ రంగయ్య, చాగంటి తిరుపతయ్య , నాయుడు సుబ్బారావు , గోవాడ సత్యనారాయణ తదితరులున్నారు.

నిరసన దీక్షలో పాల్గొన్న రైతులు

## ప్రకృతి వ్యవసాయంలో భాగస్వాములవ్వాలి

**రైతు సాధికార సంస్థ సీఈవో బి.రామారావు**

**ప్రజాశక్తి-తెనాలి**

ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఆదాయాన్ని పెంచుకోవాలని రైతు సాధికార సంస్థ సిఈవో, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.రామారావు చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించేందుకు శనివారం రూరల్ గ్రామం ఎరుకల పూడి వచ్చిన ఆయన రైతు ముళ్ళపూడి రంగయ్య, తిరుపతల్లి మహిళా సంఘం, నెహ్రూ మహిళా సంఘాల మహిళలను కలిశారు. వారు సాగు చేస్తున్న పంటలు, తీసుకుంటున్న జాగ్రత్తలు, సేంద్రీయ ఎరువుల తయారీ, పెట్టుబడులు, లాభ నష్టాలు తదితర అంశాలను వారి నుంచి తెలుసుకున్నారు. రంగయ్యతో పాటు సంఘ సభ్యురాలు విజయలక్ష్మి సాగుచేస్తున్న 32 రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లమొక్కలు, తీగజాతి సాగుపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యసాయం ప్రజలకు మరింత చేరువ కావాలంటే మహిళలే ముందుండాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలకు పెట్టుబడులు తగ్గటమే కాకుండా భూమి సారవంతంమౌతుందన్నారు. ప్రభుత్వ పరంగా అందిపుచ్చు కోవాల్సిన పథకాల వివరాలను వెల్లడించారు. ఆయా మహిళా సంఘాల సభ్యులను, రైతు రంగయ్యను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నంది వెలుగులో ఉన్న స్వచ్ఛ ఆహార్ ఎఫ్‌పివో ఎం.రామ కృష్ణ నిర్వహిస్తున్న మార్టును సందర్శించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా అధికారి కె.రాజకుమారి, ఆర్‌పిసి వెంకటరావు, డిఎల్‌ఎంపి సత్యనారాయణ, ఏవో వెంకటరావు, సిసి సుబ్బారావ పాల్గొన్నారు.

## టిడిపి ఓట్లు తొలగిస్తున్నారు

**ఎమ్మెల్యే శంకరరావుపై కొమ్మాలపాటి ధ్వజం**

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తమ పార్టీ సానుభూతి పరుల ఓట్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించాలని అధికారులపై వత్తిడి తెస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన అధికారులతో మాట్లాడిన డేటాను ఆయన మీడియాకు చూపించారు.అధికారులతో ఎమ్మెల్యే సంభాషణలను విన్పించారు. ఓటమి భయంతో సిఎం జగన్ ప్రతిపక్షాల ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఒకపక్క ప్రతిపక్షాలపై అక్రమ కేసులు, ఆర్ధికంగా, మానసికంగా దెబ్బకొట్టడమే ధ్యేయంగా సిఎం జగన్ పనిచేస్తున్నారని అన్నారు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకరరావు వాలంటర్స్ ద్వారా గ్రామాలలో ఓట్లను తొలగించడానికి అనేక రకాల కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అమరావతి మండలం, క్రోసూరు, అచ్చంపేట మండలాల్లో రేవెన్యూ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ఓట్ల తొలగింపు కార్యక్రమం మొదలుపెట్టారన్నారు. ఉద్యోగ, వ్యాపార, విద్యా రీత్యా బయటకు వెళ్లిన కుటుంబాల ఓట్లను కులాల వారిగా తీసివేయమని ఎమ్మెల్యే శంకరయ్య తప్పుడు నిర్ణయాలు చేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరమని ప్రజలు తరిమితరిమి కొడతారని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, నల్లజాల సదాశివరావు, షేక్ జానీ, నెల్లూరు మల్లిఖార్జునరావు, గుడిసె కిరణ్, బత్తుల వెంకటరావు, పొన్నెకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ప్రజాశక్తి-తాడేపల్లి**

సీతానగరం పుష్కరఘాట్ వద్ద సుమారు 50 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కుడి చేతిపై శంకర్, ఎడమ చేతిపై పండు అని రాసి ఉంది. కేటరింగ్ పని చేసే వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. తాడేపల్లి ఎస్ఐ వినోద్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బాలుడిపై పిచ్చికుక్క దాడి

**ప్రజాశక్తి-తాడేపల్లి :**సుందరయ్యనగర్ విజయవాడ క్లబ్ వైపు శనివారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఈ దాడిలో అదే ప్రాంతానికి చెందిన ఓ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణంలో పిచ్చికుక్కలు విపరీతంగా తిరుగుతున్నాయని, మున్సిపల్ అధికారులు వాటిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.